# రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్





ప్రజా స్వేచ్ఛ

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గురువారం ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా మరియు ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్, కల్తీ విత్తనాలను సరఫరా చేసే ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. సీసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. రాచకొండ పరిధిలో దొంగతనాలకు పాల్పడే అంతర్రాష్ట్ర ముఠాలను పట్టుకోవాలని, ఎటువంటి దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరింతగా ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

-కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ విభాగంలో అధికారుల సిబ్బంది పనితీరు సామాన్య ప్రజలకు అందుబాటు లో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

ఉండే విధంగా రాచకొండ మరియు ఎస్ఓటి సిసిఎస్ అధికారులతో సందర్శించిన కమిషనర్ సుధీర్ బాబు , ఐపీఎస్ గారు గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ ఐటీ సెల్ ,ఎస్ ఓ టి ఎస్ పి ఎస్ కార్యాలయంనీ సందర్శించినారు అని తెలియజేయడం అయింది తెలంగాణ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఘనంగా జరుపుకున్న పుట్టినరోజు







-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తరిగోపుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి

ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ

ఎల్బీనగర్ లో ఆర్ కే నగర్ కౌన్సిలర్ కోటేశ్వరరావు గారు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి శుభాకాంక్షలు తెలియజేసినారు మరియు ఆర్ కే నగర్ రామకృష్ణ పాస్టర్ గారు శుభాకాంక్షలు తెలియజేసినారు



# తీరనున్న గ్రామీణ విద్యుత్ సమస్యలు

-ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే

-సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

-మంజూరైన విద్యుత్ ఉప కేంద్రాలు

వనపర్తి ఆగస్టు 22 (చైతన్య గళం):

లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి, రైతన్నలకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఆ ఇబ్బందులు దూరం కానున్నాయి.గత 20 రోజుల క్రితం నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ అధికారులతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కావలసిన ఉప కేంద్రాలు విద్యుత్ లైన్ లో ఏర్పాటు తదితరాలపై వివరాలను సేకరించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో %ఎశ్రీఖ% ప్రత్యేకంగా సమావేశమై సమస్యల పరిష్కారానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. అందుకు





SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
6-1-50, Corporate Office, Mint Compound, Hyderabad - 63

O/o Chief Engineer/ Projects
4th Floor, Corporate Office, TGSPDCL,
Mint Compound, Hyderabad – 500 063.

Memo No. CE(P)/SE(C)/DE(SI)/ADE-SI/F.SS /D.No. [illegible] /2024, Dt. [illegible]-08-2024.

Sub: Projects – Representation received from the Hon'ble MLA, Sri Megha Reddy Tudi, Wanaparthy Constituency, forwarded by the Hon'ble Dy Chief Minister, Finance, Planning & Energy, Sri Bhatti Vikramarka Mallu, regarding sanction of 6Nos. new 33/11KV Substations in Wanaparthy Circle – Feasibility Report called for – Reg.

Ref: 1. Lr. No.179/MLA-WNP/CO/Dy CM/2024, Dt.22.07.2024
2. Lr. No. 921/POWER.I/2024, dt.07.08.2024

*.*.*

Vide reference 1st cited above, a representation is received from the Hon'ble MLA, Sri Megha Reddy Tudi, Wanaparthy Constituency and forwarded by the Hon'ble Dy Chief Minister, Finance, Planning & Energy, Sri Bhatti Vikramarka Mallu, regarding sanction of 6Nos. new 33/11KV substations in the following villages of Wanaparthy Constituency in Wanaparthy Circle. The details are as below:

| Sl. No. | Name of the Constituency | Name of the Village | Name of the Mandal | Name of the Circle |
|---|---|---|---|---|
| 1 | Wanaparthy | Kashim Nagar | Wanaparthy | Wanaparthy |
| 2 | | Metpally | Wanaparthy Town | |
| 3 | | Tadiparthy | Gopalpet | |
| 4 | | Nagavaram/ Rajanagara | Wanaparthy | |
| 5 | | Pamireddypally | Peddamandadi | |
| 6 | | Nagarala | Srirangapur | |

Hence, the Superintending Engineer /Operation/Wanaparthy is requested to submit technical feasibility along with detailed estimate (with sketches), as per present conditions [illegible] explore alternative arrangements to improve the system conditions and submit report immediately on the following points:

సానుకూలంగా స్పందించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ పరిధిలోని వనపర్తి మండలం మెంటపల్లి, కాశీంనగర్, నాగవరం,రాజనగరం,గోపాల్పేట మండలం తాడిపర్తి, పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, శ్రీరంగాపురం మండలంలోని నగరాల గ్రామాలలో 33/11 కేవీ ఉప కేంద్రాల నిర్మాణాలను చేపట్టేందుకు కావలసిన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించి నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో నియోజకవర్గ పరిధిలోని లో వోల్టేజ్ సమస్య లు పరిష్కారం అవుతాయని అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా రెండో రోజు కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలు



**ఆమనగల్లు ఆగస్టు 22 (చైతన్య గళం):**

ఆమనగల్లు శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట స్థాపన మహోత్సవము రెండవ రోజు శ్రీ నారామణి ప్రత్యాంగిరా మహాదేవి దివ్యశాంతి (సుగంద ద్రవ్యములు) (ఎండు మిరుపకాయలు) మహాయజ్ఞ పీఠ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే హరిప్రసాద్. శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి యంత్ర ప్రతిష్ట, అమ్మవారి దివ్యస్వరూప శ్రీశ్రీశ్రీ సద్గురు శాంకరీ అగోరి మాత మహాగాయత్రిదేవి ఉపసకురాలు నారాయణీ ప్రత్యాంగిరా మాతాజీ కరకమలములచే ప్రతిష్ఠించజరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘా పెద్దలు మరియు బిజెపి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన




కల్వకుర్తి ఆగస్టు 22 (చైతన్య గళం):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపుమేరకు ఈరోజు కల్వకుర్తి ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా కల్వకుర్తి నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ చేయలేదని ధర్నాలో పాల్గొన్న వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చల్లా మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు, నాయక్ భాస్కర్ రావు, మాజీ ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి ప్రసాద్, జంగిలి ఆనంద్, పోలే అశోక్, జంగిలి యాదగిరి, పిల్లి దేవేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, శ్రీనివాసులు, జోగు రవికుమార్, మల్లేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి పుస్తె , మెట్టెల అందజేసిని

## - ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్ ఆగస్టు 22 (చైతన్య గళం):

నిరుపేద వధువులకు ఉప్పల ఫౌండేషన్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ %టూజజ% ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మోటం గణేష్ జగదాంబ కుమార్తె మౌనిక వివాహం సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గణేష్ కుటుంబ సభ్యుల లో మాట్లాడి ఆర్థిక పరిస్థితులు తెలిసికొని మౌనిక వివాహానికి అవసరమైన పూస్తే మట్టెలు చీర,గాజులు ను కానుకగా అందజేశారు. ఈసందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా కులాలకు అతీతంగా అనేక పేద కుటుంబాలకు చెందిన అడబిడ్డల వివాహాలకు చేయూత అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావెలి రాములు తదితరులు పాల్గొన్నారు.

